


# న్యూస్ తెలంగాణ

సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.net    Follow us on:



WANTED
REPORTER
News తెలంగాణ TV
న్యూస్ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రసారమవుతున్న "న్యూస్ తెలంగాణ" టివి మరియు దినపత్రిక నందు పనిచేయుటకు జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా అర్హత, అనుభవం ఉన్న రిపోర్టర్లు కావలెను

H.O. : 2-3-720/1/A/5, 3rd Floor, Zinda Tilismath Road, Ganga nagar, Amber Pet, Hyderabad-500013
7993110686



సంపుటి : 8    సంచిక :41    ఆదివారం సెప్టెంబర్ -7 -2025    ఎడిటర్ : సాయి మనోహర్    పేజీలు : 10    వెల : 3/-

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.




### రాష్ట్రాల ఆర్థికమంత్రులతో

# చర్చించాకే శ్లాబులు

- జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ
- ధరలు దిగివచ్చి.సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు.

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

### ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం



# ముగ్గురు మంత్రులున్నా ఇక్కట్లే

- రైతులకు యూరియా అందించడంలో విఫలం
- మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతాంగానికి యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్టార్ హోటల్‌లోనే ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఒక ప్రకటనలో మండిపడ్డారు.



### ఖమ్మం-దేవరపల్లి

# జాతీయ రహదారి


### - గేమ్ ఛేంజర్ కానుందన్న మంత్రి తుమ్మల




## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

### - ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది

### ఆసక్తికర వ్యాఖ్యలు



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.



### నిమజ్జనోత్సవాల్లో

# సిఎం రేవంత్

- ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సిఎం
- భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

- కాళేశ్వరంతో కమిషన్లు లాగారు
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు





# ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కెంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది.

షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేథావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు- చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు- వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థ్యం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు- వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ టెంపరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటాన్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్దం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరికాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతకడం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.

# ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో దక్షిణ భారతదేశానికి గేమ్ చేంజర్‌గా మారి ఖమ్మం జిల్లాకు వరంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఖమ్మం నగర శివారులో ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు, మున్నేరు బ్రిడ్జి పనులను ఆయన తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్‌ఓబి, ఎంట్రీ- ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఖమ్మం???దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటు-లో తేవాలని ఆదేశించారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాదు.. తెలంగాణకు గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తికావడం వల్ల గంటన్నర సమయంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్, గోదావరి జిల్లాలవారు, ఒడిశా వెళ్ళేవారికి ప్రయాణం 150 కిలోమీటర్లు తగ్గుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని, రూ.3,500 కోట్లతో ఈ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ రూపకల్పనలో జాప్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. దంసలాపురం ఎగ్జిట్ ఎ÷-లాన్‌లో ముందు లేకపోవడం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎగ్జిట్ పనులు తో పాటు- మున్నేరు బ్రిడ్జి రైల్వే ÷-లఫైఓవర్ నిర్మాణ పనులు కూడా నవంబర్ నాటికి కావాలన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్నిపనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి -జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్‌ఒబి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతులకు ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు- చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు- ఉన్నందున 365 రోజుల పాటు- హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జితో పాటు- ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఛైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ యాకోబ్, ఖమ్మం ఆర్‌డిఒ నర్సింహారావు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరికరుణ సైదుబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,వ డ్డెబోయిన నర్సింహారావు, బ్రహ్మారెడ్డి, ఏడుకొండలు, అంజిరెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

## ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు- ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మొదటిపేజీ తరువాయి

# నిమజ్జనోత్సవాల్లో సిఎం రేవంత్

హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు- సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు- పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

-----

మొదటిపేజీ తరువాయి

# ముగ్గురు మంత్రులున్నా ఇక్కట్లే

రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే పడిగాపులు కాస్తు , సహనం నశించి ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను ఒప్పించి ఉమ్మడిజిల్లాకు సరిపోయే రీతిలో యూరియాను తెప్పించడంలో జిల్లా మంత్రులు ఫెయిల్ అయ్యారని విమర్శించారు. మంత్రులు జిల్లాను వదిలి హైదరాబాద్ హోటల్‌లో సమావేశాలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. యూరియాను అడిగితే కేంద్రం ప్రభుత్వం ఇవ్వడం లేదని మంత్రులు విఫల సమాధానం చెబుతున్నారని వెల్లడించారు. నెల రోజులుగా రైతులు సాగు పనులు వదిలి, కోడికూయక ముందే సహకార సంఘాల వద్దకు చేరుకొని క్యూ కడుతున్నారు. అయినా దొరకక తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. సమైక్య రాష్ట్రంలో మాదిరిగానే చెప్పులను లైన్‌లో పెట్టి గంటల తరబడి నిరీక్షిస్తున్నారని మాజీ మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతకు పరిష్కరించాలన్న సోయి పాలకులకు లేకుండా పోయిందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో యూరియా కొరతను తీర్చడానికి మంత్రులు చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు- బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# వినాయక శోభాయాత్రలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

## - కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06**
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం కొత్త కొత్త కాలనీసెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణనాథుడు కొలువై నవరాత్రి పూజలు, ఉత్సవములు జరుపుకొని శనివారం నాడు తన మాతృమూర్తి గంగమ్మ ఒడిలో నిమజ్జనం జరుపుకోవడానికి శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని యువకులకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంట లతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు. మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు, బోడ గణేష్, గూగులోతు కిషన్ బోడ రాజు,పాడిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ బోడ గణేష్, తురక బిక్షం రాయల ఉపేందర్, తురక రవి,హరి , గొడుగు సాయి మంజుల వెంకన్న భాస్కర్, బత్తుల ఉమారాజు, మంజుల రామారావు గంట శ్రీను, బత్తుల వెంకన్న,ఎంద్ర సత్యం, గుగులోత్ రవి, మరియు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం






**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06**
శనివారం.సాయంత్రం 08:00 గంటలకు మయూరి సెంటర్లో గల ఎస్. వి కంటి ఆసుపత్రి నందు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా టీచర్ల కు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధి కి పాటు పడాలని తద్వారా కుమ్మర కుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు డా౹౹ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ మాట్లాడుతూ విద్యను అందరికి చేరే లక్ష్యం తో ముందుకు వెళ్ళాలని చదువుకు సంబంధించిన విషయాలు వాట్సాప్ లేదా సోషల్ మీడియా ద్వారా విద్యార్థిని విద్యార్థులకు చేరవేయాలని టీచర్లనీ కోరారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారు సన్మాన గ్రహీతలకు శాలువా మరియు పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మాన కార్యక్రమం నీ గణంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా ముఖ్య సన్మాన గ్రహితగ విచ్చేసిన పెద్దలు పాలవెల్లి అమృత రావు కి వారి శిష్యులు డా౹౹ దరిపల్లి కిరణ్ శిరస్సు వంచి పాదాభివందనం చేశారు.సన్మాన గ్రహీతలు:1)సిలివేరు లక్ష్మి – ఎస్. జి. టి 2)బొడ్డుపల్లి వేణు – మ్యాథ్స్ 3)డా౹౹ దరిపల్లి కిరణ్ – కంప్యూటర్ సైన్స్ 4)బొమ్మనపల్లి నాగేశ్వరావు – తెలుగు 5)బొడ్డుపల్లి రవి – ఫిజిక్స్ 6)కొలిచలం ఉపేందర్ రావు – కంప్యూటర్ 7)పాలవెల్లి అమృతరావు – సోషల్ 8)అవునూరి అశోక్ – మ్యాథ్స్ 9)శాతరాజుపల్లి జాని – జోలజీ ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా, అధ్యక్షులు. దరే విద్యాసంస్థల అధినేత డా౹౹ దరిపల్లి కిరణ్, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాంపల్లి పాపారావు, సొసైటి ప్రధాన కార్యదర్శి ఇల్లాసాగర్ ప్రసాద్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగ్లిచర్ల వెంకటేష్, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, సొసైటి ఉప అధ్యక్షులు కాంపాటి హనుమంతరావు, ట్రస్ట్ ఉప అధ్యక్షులు కాంపాటి రమేష్, ట్రస్ట్ యువత రాచర్ల రాజు, సంయుక్త కార్యదర్శి గుమ్మిడెల్లి సైధరావు, ప్రసార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, విద్య విబాగం ఆవునూరి అశోక్, మీడియా విభాగం శాతురాజుపల్లి చందు మరియు తధితరులు పాల్గొన్నారు

# మద్నూర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనాల శోభయాత్ర.

## - ఎస్సై విజయ్ కొండ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

**కామారెడ్డి ప్రతినిధి న్యూస్ తెలంగాణ 6** మద్నూర్ గల్లీ గల్లీలో కొలువుదీరిన గణనాథులు శనివారం 11వ రోజు గంగమ్మ ఒడిలోకి చేరారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం మహిళలు యూత్ అమ్మాయిల కోలాటలు డ్యాన్సులతో ప్రజలకు ఆకట్టుకున్నాయి. 11 రోజులపాటు పూజలు అందుకున్న గణనాథులు శనివారం ఆటపాటలతో మండల కేంద్రంలో ఊరేగింపుగా మైసమ్మ చెరువుకు చేరుకొని గంగమ్మ ఒడిలోకి చేరాయి. మండల కేంద్రంలో గల్లి గల్లి లో 11 రోజులు పండుగ వాతావరణం నెలకొన్నది. శనివారం నిమజ్జన కార్యక్రమాలతో బ్యాండ్ బాజా భజంత్రీలతో ఆటపాటలతో మండల కేంద్రం దద్దరిల్లింది. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై విజయ్ కొండ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి రెవెన్యూ ఇనిస్పెక్టర్ శంకర్ సమక్షించారు నిమజ్జన మైసమ్మ చెరువు వరకు రహదారి శుభ్రత లైటింగ్ క్రేన్ల ఏర్పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ కుమార్ ముమ్మర్ ఏర్పాట్లు చేశారు.







# తడి హిప్పర్గ ప్రారంభమైన నిమజ్జన శోభయాత్ర





**కామారెడ్డి ప్రతినిధి న్యూస్ తెలంగాణ 6 సెప్టెంబర్**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు మండలంలోని తడి హిప్పర్గ గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. సార్వజని గణేష్ మండలి ఆధ్వర్యంలో వార్కారి గ్రామంలో నిమజ్జన శోభాయాత్ర ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని అన్ని గణేష్ మండలా నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా ఘనంగా జరిగాయి. యువకులు చిన్నారులు పెద్దలు మహిళలు ప్రతి ఒక్కరు గణేష్ నిమజ్జనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు,

## పూజా కార్యక్రమం లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06** స్థానిక 58 వ డివిజన్ పరిధి లో ని దొరన్న కాలనీ లో గణేష్ పూజ కార్యక్రమం లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమంప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ మరియు ఏ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా నాయకులు తోటకూరి శివయ్య , కూచిపూడి శ్రీనివాస్ చౌదరి ,వాలుబోయిన వెంకటేశ్వర్లు , బోడ వెంకటేశ్వర్లు, బోడ వీరన్న,బోడ రమేష్ కాలనీ వాసులు జగన్,సూర్యం,నాగేష్, ప్రసాద్,రామ్మూర్తి, గురుమూర్తి,నల్లమల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మపుడి గ్రామంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు

## కోలాహలంగా కోలాట ప్రదర్శన

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం





**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామములో ఖమ్మం జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భక్తులు కోలాహారంగా కోలాట బృందంతో డీజే లతో ఘనంగా గణేష్ నవరాత్రులు నిమజ్జన కార్యక్రమం విజయవంతం ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండలం బిజెపి అధ్యక్షులు గుత్తా వంశీ, మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, గ్రామ వార్డ్ మెంబర్ గుండ్ల ముత్తయ్య భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేశారు

## చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06**
శనివారం 43వ డివిజన్లోని ఇటీవల మరణించిన కుతుంబాక శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## ఆర్థిక దేహానికి నివాళులర్పించిన పగడాల



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06**
ఖమ్మం నగరం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ కామ్రేడ్ నర్రా రమేష్ అకాల మరణం చెందగా, వారి పార్థివ దేహానికి నివాళు లర్పించిన ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం, కార్పొరేటర్ బుర్రి వెంకట్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం. బీ ఆర్ ఎస్ పార్టీ 2 టౌన్ కన్వీనర్ జక్కుల లక్ష్మయ్య ,నగర ప్రచార కార్యదర్శి షకీన ,నగర పార్టీ ఈసీ నెంబర్ ఆరెంపుల వీరభద్రం ,నరమళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

**- బిజెపి ఖమ్మం అర్బన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు**

**- శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన కమిటీ సభ్యులను సత్కరించిన కుమిలి శ్రీనివాసరావు**



**ఖమ్మం, బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబర్ 6 :**రోటరీ నగర్ శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని బిజెపి ఖమ్మం అర్బన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు అన్నారు. శనివారం దేవస్థానం నూతన కమిటీ సభ్యులను బిజెపి నాయకులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్, కార్యదర్శి లు వెంకటప్పయ్య, సింహాద్రి లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అంజన్న, నీలిమ, ముత్యం, సీతారాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

## దీపోత్సవానికి హాజరైన గొడవర్తి శ్రీనివాస్

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06**
50 డివిజన్లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన దీపోత్సవానికి హాజరైన గొడవర్తి శ్రీనివాసరావు కరుణ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు



# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్టులు

**- మణుగూరు లో ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు**

**- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**









**పినపాక నియోజకవర్గ ప్రతినిధి( న్యూస్ తెలంగాణ) సెప్టెంబర్ 06:** ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర క్రియాశీలకమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు ఇల్లందు గెస్ట్ హౌస్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్ అధ్యక్షతన జర్నలిస్ట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సింగరేణి ఏరియా జిఎం దుర్గం రామచందర్, సబ్ డివిజన్ డిఎస్పి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు ప్రతిభంభించేలా కథనాలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిరంతరం శ్రమించే వారే జర్నలిస్టులు అన్నారు. ప్రజాస్వామ్యం మనుగడకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ పరిరక్షణకు పునాది జర్నలిస్టులు అన్నారు. గతంలో రెండు సార్లు తన హయాంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, భూమి పూజ కూడా చేయడం జరిగిందన్నారు. మండలంలోని మీడియా మిత్రులు చాలా మంది పేదవారు, కష్టంతో ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించడమే తన సంకల్పం అన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు పెట్టుకోవాలన్నారు. కలెక్టర్ మంత్రి పొంగులేటితో మాట్లాడానని ఇండ్లు ఇచ్చే బాధ్యత తనదని ఎమ్మెల్యే పాయం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంచి వార్తలు రాయాలని, ప్రజల్లో చైతన్యం, ప్రభుత్వంలో కదలిక, అధికారుల్లో మార్పు రావాలన్నారు. తప్పు చేస్తే నన్ను అయినా ప్రశ్నించాలన్నారు. ఐకమత్యంగా ఇలాగే కొనసాగాలని, మణుగూరు అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది అన్నారు.


**జియం దుర్గం రామ్ చందర్:**
మణుగూరు సింగరేణి ఏరియా అభివృద్ధి పథంలో నడవడానికి పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందన్నారు. సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత, కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జర్నలిస్టుల కథనాల ద్వారా కార్మిక లోకానికి ఇటు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇదేవిధంగా మీడియా మిత్రులందరూ ఐకమత్యంగా ముందుకు సాగాలన్నారు.

**కలం కత్తి కన్న బలమైనది:డిఎస్పి రవీంద్ర రెడ్డి:**
కలం కత్తి కన్నా బలమైనదని మణుగూరు సబ్ డివిజన్ డిఎస్పి రవీంద్ర రెడ్డి అన్నారు. జర్నలిస్ట్ డే సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. వాస్తవాలను అక్షర రూపంలో ప్రజలకు చేరవేసే వారే పాత్రికేయులు అన్నారు. పోలీసులు, జర్నలిస్టులు ఒకటేనని 24 గంటలు ప్రజలకు న్యాయం జరిగేలా నిరంతరం పాటుపడతారన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను గుడ్డిగా ఫార్వర్డ్ చేయకుండా నిజా నిజాలు వాస్తవాలను గుర్తించి వార్తలు రాయాలన్నారు. తప్పుడు వార్తలతో సొసైటీకి చెడు జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయపడేందుకు మీడియా పాత్ర పోషించాలన్నారు. జర్నలిస్టు మిత్రులందరూ ఇదే ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం జర్నలిస్ట్ డే పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి మీడియా మిత్రులకు తినిపించారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులందరినీ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిఎం దుర్గం రామ్ చందర్, డీఎస్పీ రవీందర్ రెడ్డి తో పాటు, సిఐ నాగబాబు, ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాస చారి, డీజీఎం పర్సనల్ రమేష్, మణుగూరు పిఓ చంద్రశేఖర్, పర్సనల్ సింగ్ శ్రీనివాస్,తహసిల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్,ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ పల్నాటి వెంకటేశ్వర్లు పట్టణ ప్రముఖులు దోసపాటి వెంకటేశ్వరరావు, దండా రాధాకృష్ణ, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, జర్నలిస్టులు పిండిగ వెంకట్, మారుతి శ్రీనివాస్, చందు పూజారి, కృష్ణమోహన్ , వెంగళ భాస్కర్ షాబిర్ పాషా, ఈరెల్లి కిషోర్, మాచర్ల శ్రీనివాస్, మల్లెడి భాస్కర్, కనుక రమేష్, సుధీర్, పొన్నగంటి కృష్ణ, కర్నె బాబు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ కాలనీ కూచిపూడి నృత్య ప్రదర్శనలు



**మేడిపల్లి సెప్టెంబర్ 06(న్యూస్ తెలంగాణ)**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరిగాయి.నవరాత్రి వేడుకలో భాగంగా మండపం వద్ద సంవృద్ధి స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సుష్మ బృందం చే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది శివాష్టకం, హిమగిరి తనయ,జెమ్ జెమ్ తనన,గజాననయుతం గణేశ్వరమ్ అంశాలను కార్తీక, హరిప్రియ,శివ వర్ధిని, శాన్వి,అభిజ్ఞ,అమూల్య, వరాలిక,అన్విక,జశ్విత, కుందన,వేదాన్ని తదితరులు నృత్య ప్రదర్శనలు చేశారు. సుష్మ వారి బృందాన్ని వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే శంకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం భాస్కర్.డి వెంకట్ నారాయణ,పి నరసింహారావు,ఎం రమేష్ గౌడ్,డి రాజు యాదవ్,బి ఫుల్ సింగ్ నాయక్,జి కిషోర్, సి హెచ్ కిరణ్ కుమార్,కే గౌతమి కాలనీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# జి ఎస్ టి తగ్గింపు వల్ల ప్రజలకు ఉపయోగం లేదు

**- సిపిఐ నాయకుల ప్రకటన**

**కుత్బుల్లాపూర్ /సెప్టెంబర్/ 06 (న్యూస్ తెలంగాణ ప్రతినిధి లక్ష్మణ్):**
గత వారం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ జి ఎస్ టి స్లాబులను తగ్గించడం వెనుకాల బీహార్లో జరిగే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని చేసిందే తప్ప ప్రజల పైన ప్రేమతో కాదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు షాపూర్ నగర్ కార్యాలయం లో ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక దేశం ఒక పన్ను అని ప్రగల్బాలు పలికి మోడీ ప్రభుత్వం జి ఎస్ టి తీసుకువచ్చి ప్రజల పైన భారం మోపి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరగటానికి కారణమైందని, అప్పటి వరకు లేని వసరువుల పై జి ఎస్ టి తీసుకువచ్చి నేడు జి ఎస్ టి తగ్గించ –మని జబ్బలు చర్చుకొని ఏదో ప్రజలకి సహాయం చేశామని చెప్పడం సిగ్గుచేటుకరమని అన్నారు. అదే విధంగా రేవంత్ రెడ్డి గారు గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కబ్జా చేశారాని ప్రచారం చేస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,గత ప్రభుత్వ హయాంలో కబ్జాలు చేసినవారు నేడు కాంగ్రెస్ నాయకుల తో తిరుగుతున్నారని,ఇలాంటి సంఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైన సిఎం గారు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి,బక్కరి మల్లేష్, శ్రీనివాస్, మహేందర్,భీమేష్, రమేష్,కనకయ్య,మహేష్,మజ్జి గౌరీ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రులు

## - విఘ్నేశ్వరుడి లడ్డును 30వేలకు దక్కించుకున్న దుంపల రవి



**ఖమ్మం, బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబర్ 6 :** ఖమ్మం నగరంలోని బోడేపూడి స్తూపం వద్ద ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. విగ్నేశ్వరుడి పూజలు అందుకున్న లడ్డూను దుంపల రవి అనే వ్యక్తి రూ.30 వేలకు వేలం పాడుకున్నారు. ఈ సందర్భంగా దుంపల రవి మాట్లాడుతూ.. ఆ గణేశుని ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రీకృష్ణ గణేష్ శివ కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రులు ప్రత్యేక కుంకుమ పూజ, పల్లకి సేవ, మహా అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని కమిటీ సభ్యులు తెలియజేశారు. మొదటి ఏడు చిన్న విగ్రహంతో ప్రారంభించిన శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ క్రమ క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ సందర్భంగా శ్రీ కృష్ణా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... శ్రీకృష్ణా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపడతామని, ఆ వినాయకుడి ఆశీస్సులతో డివిజన్ ప్రజలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, డివిజన్ ప్రజల తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**జుక్కల్ ప్రతినిధి / న్యూస్ తెలంగాణ :-** ప్రజా ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై జుక్కల్ నియోజకవర్గంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగానే జుక్కల్ మండలం హంగర్గా గ్రామంలో బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్థులు సుమారు 300 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని, వారి నాయకత్వాన్ని బలపర్చేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హంగర్గా గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్థులు అందరూ కలిసి తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు గత పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన హన్మంత్ షిండే నియోజకవర్గ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోకుండా, కేవలం తన స్వలాభం మాత్రమే చూసుకున్నాడని, నమ్మి ఓట్లేసిన ప్రజలను నిండా మోసం చేసాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లు మోసపోయి గోస పడ్డది చాలు, ఇక ఆలోచనతో అభివృద్ధి వైపు అడుగులు వేద్దామని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే నిరంతరం పరితపిస్తున్నానని అన్నారు. జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నానని చెప్పారు అభివృద్ధితో పాటు నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికిఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, సంక్షేమ పథకాలు అందరికీ చేరవేస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని, ప్రతీ పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిప రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.



# తెలంగాణ లో లాంబాడీలు ఎస్ టి జాబితాలో ఉండటం చట్టబద్ధమే

## - ఖబడ్దార్ తెల్లం, సోయం
## - రాజకీయ లబ్దికోసం అన్నదమ్ముల మధ్య చిచ్చు పెడితే మాజీలు అవ్వడం ఖాయం
## - రాజకీయంగా దెబ్బ తిన్న సోయి లేదా సోయం
## - చరిత్ర తెలుసుకో తెలివి లేని తెల్లం
## - లంబాడ నాయకులు జర్పుల బాలాజీ నాయక్



**న్యూస్ తెలంగాణ :-** తెలంగాణ రాష్ట్రములో అమయాకమైన గిరిజన ప్రజల జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారా? రాజకీయలు చేయడానికి ఇది తప్ప వేరే మార్గమేలేదా? లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా రాజకీయ కుట్ర చేస్తున్న నేతలకు రాబోయే రోజుల్లో గుణపాఠం చెబుతామని లంబాడా నాయకులు బాలాజీ నాయక్ హెచ్చరించారు. అన్నదమ్ముళ్ల ప్రశాంతంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు తెలంగాణ లో లంబాడీల జనాభా ఎంత? ఉన్న ఎమ్మెల్యే లు ఎంత? మీ జనాభా ఎంత ? మీ ఎమ్మెల్యేలు ఎంత మంది ఉన్నారు కనిపి ంచడం లేదా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు .మాకు మంత్రి పదవి ఇవ్వకుండా మంత్రి సీతక్క గిరిజన కోటలో మంత్రిగా లేరా? లాంబాడీలు ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న చూస్తూ వారికి మద్దతు ఇస్తున్న మంత్రి సీతక్క తన వైఖరి ఏంటో తెలపాలన్నారు మంత్రి సీతక్క రాష్ట్రానికి మంత్రినా? లేక ఆదివాసీల మంత్రి నా? గౌరవప్రదమైన పదవి లో ఉండి ఒకే కులంలో ఉన్న గిరిజనుల మధ్య గొడవలను రెచ్చగొడతారా అని ప్రశ్నించారు. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రి గా ఉండి లంబాడీల ప్రత్యేక వేష భాషను చూసి 33 మంది ఎంపీ లతో కూడిన కమిషన్ ఏర్పాటు చేస్తే ఆ కమిషన్ 22 సార్లు సమావేశమై లంబాడీల ను సుగాలిలను గొండ్ లను కోయలను ఎస్ టి జాబితాలో చేర్చాలని నివేదిక ఇస్తే రాష్ట్రపతి ఆమోద ముద్ర తో చట్టబద్ధంగా చేర్చారు. కానీ ఈనాడు అదే కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు వారి రాజకీయ ఉనికి ని కాపాడుకోవడం కోసం కుల రాజకీయ లు చేస్తున్నారు దీనిపై అన్ని రాజకీయ పార్టీ లు వారి వారి స్పష్టత ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో లంబాడీల తిరుగుబాటు తప్పదని జర్పుల బాలాజీ నాయక్ హెచ్చరించారు. 70 నియోజకవర్గంలల్లో గెలుపు ఓటములను శాశించగల సత్తా లంబాడీలకు ఉందని గుర్తుచేసుకోవాలన్నారు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం ఇది రాజ్యాంగ ఉల్లంఘనేనని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు . తెగల మధ్య వైరుధ్యంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పార్టీ, ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం సర్కార్ పాలనలో నలిగిపోయిన లంబాడీలు గిరిజన జాబితాలో చేర్చాలని, 20 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆనాడు రాజ్యాంగబద్ధంగా 1976లో పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి గెజిట్తో గిరిజన తెగలో లంబాడీలు, బంజారాలు, సుగాలీలు గిరిజనులుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా గుర్తించబడ్డ లంబాడీలను కావాలని, కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని శక్తులు తెగల మధ్య వైరుధ్యం సృష్టించి రాజకీయాల లబ్ది పొందాలని, అనేక సంవత్సరాలు నుండి కుట్రలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, లంబాడీలను తొలగించాలని పిటిషన్ వేయటం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా వారు వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఏజెన్సీ హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అవకాశం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా నేడు ఇలాంటి ప్రయత్నాలు చేసి, తెగల మధ్య వైరుధ్యం కల్పించి కాలయాపన చేయాలని ఏమైనా కుట్ర చేస్తుందా అనే అనుమానం కలిగించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన తెగల ముందు ఉన్న కర్తవ్యం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, ఉన్న హక్కులను ఐక్యంగా కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలని, గిరిజన తండాలు, గుడాలల్లో నిరుద్యోగ సమస్య, పోడు భూముల సమస్య, ఐటీడీఏ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గిరిజన సబ్ ప్లాన్ నిధులు సాధించడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని తెగలు సమన్వయంతో వ్యవహరించాలని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు

# టిపిసిసి అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్/సెప్టెంబర్/ 06 (న్యూస్ తెలంగాణ ప్రతినిధి లక్ష్మణ్):** ఈ మేరకు ప్రజాభవన్ లో శనివారం తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ని కలిసి శాలువ కప్పి పుష్పగుచ్చంతో కూన శ్రీశైలం గౌడ్ శుభాకాంక్ష లు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడు తూరానున్న రోజుల్లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్ కార్పొరే షన్ ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విజయ దుందుభి మోగించంచబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసి కార్యదర్శి విశ్వనాధన్ ,కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకటస్వామి, ఝూన్సీ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాలో గెలుపొందిన రాంచరణ్ కు సైకిల్ బహుమతిగా అందిస్తున్న గొడవర్తి శ్రీనివాస్



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06** 50 డివిజన్లో శ్రీ విక్రమ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సైకిల్ డ్రాలో గెలుపొందిన రామ్ చరణ్ కు సైకిల్ బహుమతి అందిస్తున్న గొడవర్తి శ్రీనివాస్ రావు కరుణ మరియు కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

# ఇక్కుర్తి గ్రామంలో ఘనంగా గణపతి పూజలు...

## - పాల్గొన్న దొంతిరి హరిశంకర్ రెడ్డి






**మేడిపల్లి సెప్టెంబర్ 06( న్యూస్ తెలంగాణ)** వినాయక చవితిని పురస్కరించుకొని ఇక్కుర్తి గ్రామంలో గణపతి పూజ కార్యక్రమంలో దొంతిరి సంజీవ రెడ్డి,పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని గణపయ్య ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం దొంతిరి కవిత హరిశంకర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాని ప్రారంభించి,భక్తులకు అన్న వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామం వాసులు,పెద్దలు,మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు...

# దమ్మపేటలో ఘనంగామువ్వా విజయ్‌బాబు జన్మదినోత్సవ వేడుకలు



**దమ్మపేట, న్యూస్ తెలంగాణ,సెప్టెంబర్ 06:** దమ్మపేట గ్రామం కాపుల బజార్‌లో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (టీజీఐడీసీ) చైర్మన్ మువ్వా విజయ్‌బాబు జన్మదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు సమర్పించి విజయ్‌బాబు ఆరోగ్య దీర్ఘాయుష్షులకు ఆకాంక్షలు వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మువ్వా విజయ్‌బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జారే ఆదినారాయణల మార్గదర్శకత్వంలో ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామీణ అభివృద్ధికి, యువత శ్రేయస్సుకు ఆయన చేసే కృషి చిరస్మరణీయం అని కొనియాడారు. కార్యక్రమంలో చిన్నాశెట్టి యుగేందర్, పగడాల రాంబాబు, పర్వతనేని ప్రసాద్, సాయిల నరసింహ రావు (నర్సీ), చిన్నశెట్టి గోపి, జెట్టి వెంకటేశ్వరరావు, రమేష్, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే



జుక్కల్ ప్రతినిధి / న్యూస్ తెలంగాణ :- నిజాంసాగర్ మండల కేంద్రంలో నిజాంసాగర్ మరియు మహమ్మద్ నగర్ మండలాల లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారా వుపంపిణీ చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వాటితో పాటు లబ్ది దారులకు కొత్త రేషన్ కార్డులు కూడా అందజేశారు.

## పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) సెప్టెంబరు 06**
పేదల పక్షపాతి, పీడిత ప్రజల నాయకులు కీ.శే పల్లా జాన్ రాములు మనువడు, పల్లా కిరణ్ కుమార్ కుమారుడు పల్లా రన్వీర్ జాన్ రాములు చే సుమారు 200 మంది మహిళలకు కుంకుమ పూజ సామాగ్రి అందజేత.ఖమ్మం నగరంలోని సుగ్గుల వారి తోట ఏరియాలో శ్రీ శివ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించబతున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం,వారి కుమారుడిచే కుంకుమ పూజ సామాగ్రి అందజేత.

# కేసరి మిత్ర యూత్ ఏర్పాటుచేసిన గణనాధుని ప్రత్యేక పూజల్లో సమ్మి గౌడ్ చిలువేరు

**- సమ్మి గౌడ్ చేతులమీదుగా లడ్డు లక్కీడ్రా**
**- సభ్యులందరికీ సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి 45 టీ షర్ట్ లు అందజేత**







**కేసముద్రం,సెప్టెంబర్ 6, న్యూస్ తెలంగాణ:** కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో కేసరి మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని మండపానికి యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని గణనాధుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసరి మిత్ర యూత్ సభ్యులు, విలేజ్ కేసముద్రం గ్రామ ప్రజలు, ఆటో యూనియన్ సభ్యులు ఆ వినాయకుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం లడ్డు పాట వేలం వేయగా లడ్డు, కలశం, పంచ కండువాలు చీటీ డ్రా సమ్మి గౌడ్ చేతుల మీదుగా తీసి గణపతి లడ్డు గెలుచుకున్న కొలిపాక గోపి,కలశం గెలుచుకున్న వేల్పుల శ్రీ హర్ష,పంచ,కండువా గెలుచుకున్న నార బోయిన రమేష్ లకు అందజేయడం జరిగింది.అన్నా అంటూ ఆదరిస్తున్న కేసరి యూత్ సభ్యులు అడిగిన వెంటనే స్పందించి వారికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి 45 టీ షర్టులను అందజేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ... మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న మా అన్న సమన్నకు ఎల్లవేళలా మేము తోడుంటామని, అదేవిధంగా ఆ ఏకదంతుని ఆశీస్సులు సమ్మి గౌడ్ అన్నకు తన ఆశయాలు నెరవేర్చడంలో తోడ్పడాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డొనికల రాజు, కొమ్ము నరేష్,ఎస్కే తాజా,ఎస్ కే యాకూబ్, నాగరాజు,సందీప్, సాయి,దాసరి సందీప్,సిహెచ్ సురేష్, శ్రీనాథ్,ఈశ్వర్,భక్తులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కాలనీ అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర

**- వినాయక నిమజ్జన వేడుకల్లో చిన్నారుల సందడి..**
**-వేలంలో లడ్డూ వేలం పాటలో 35 వేలకు మైల మల్లేష్ కైవసం చేసుకున్న**



**మేడిపల్లి సెప్టెంబర్ 06( న్యూస్ తెలంగాణ)**గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ కాలనీలో కార్యసిద్ధి విఘ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పార్వతీ తనయుడు వినాయకుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. వైభోగంగా,అత్యంత భక్తి శ్రద్దల నడుమ వినాయకుని ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన కాలనీ నుంచి పెద్దసంఖ్యలో భక్తులు గణేష్ డిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవరాత్రి పూజలు అందుకున్న గణేష్ లడ్డూ వేలం పాట హెూరాహెూరీగా సాగింది.చివరకు 37 వేల రూపాయలకు పాట పాడి దయ్యాల అలివేలు శ్రీనివాస్ దంపతులు,జోగు కోమలత నరేష్ దంపతులు రెండవ 16,500లడ్డూను కైవసం చేసుకున్నారు.గణనాథుడు ఆటంకాలు లేని ఆనందమయ జీవితాన్ని ప్రజలకు అనుగ్రహించాలని, తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ తల్లి ఒడిలోకి చేరుకుంటున్న సందర్భంగా గణేష్ శోభాయాత్ర లో పిల్లలు,మహిళలు,వృద్ధులు కోలాహలంగా,రంగులను చల్లుకుంటూ ప్రశాంతంగా అంగరంగ వైభవంగా గణనాథుని ఊరేగింపుగా ఘనంగా శోభాయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని వద్ద నవరాత్రులు ఎంతో నిష్ఠతో పూజలందుకున్న గణేష్ ని లడ్డూ వేలంపాటలో కైవసం చేసుకోవడం అదృష్టమని అన్నారు.స్వామివారి ఆశీస్సులతో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మారాటి మల్లేష్,మరాటి మత్స్యగిరి, సాత్విక్,కార్యసిద్ధి విఘ్నేశ్వర అసోసియేషన్ సభ్యులు జోగు నరేష్,మైల మల్లేష్,బండ మహేందర్,తుప్పతి నరేష్,బండ రవి,హనుమంతు రాజు, దయ్యాల సాయి,దయ్యాల క్రాంతి కుమార్,జోగు రమేష్, మరాటి చంద్రకాంత్,జెట్ట శివ, మరాటి యశ్వంత్,మరాటి సందీప్,మరాటి సాయి తేజ,వాసురి చంద్ర ప్రసాద్, కాలనీ వాసులు,బండ బిరప్ప,జోగు మల్లయ్య,మల్ల క్రిష్ణ, రేగు కుమారస్వామి, మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువసేన కమిటీ ఆధ్వర్యంలో గణేశుని పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో అంబేద్కర్ యువసేన కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయకుని మండపానికి ముఖ్యఅతిథిగా హాజరై గణపతి ప్రత్యేక పూజల్లో పాల్గొని పూజలు చేసారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం అంబేద్కర్ యువసేన కమిటీ సభ్యులు అదేవిధంగా తాళ్లపూస పల్లి గ్రామ ప్రజలకు ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం అంబేద్కర్ యువసేన కమిటీ వారు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు మా వినాయకుడి మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నందుకు మీకు మీ కుటుంబానికి ఆ దేవుడి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉంటాయని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సంపన్నులై ప్రజాదరణతో మీరు అనుకున్న ఆశయాలు నెరవేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కండే నాగన్న,కండే నగేష్ భారతాల రవి, మరికంటి శ్రవణ్,గద్దల ప్రశాంత్,కొమిరే ప్రశాంత్,గద్దల శ్రీకాంత్, కండె వెంకటేష్, కందుకూరి చందు, భారతాల గణేష్,తుల్లా రమేష్,పట్ల రాకేష్, కందుకూరి సాయి, లోకేష్,అఖిల్,మహేష్, రమేష్,సనత్ కుమార్, నాగేంద్రబాబు, రాంబాబు,వెంకటేష్, యాకన్న,సంతోష్, వెంకటేష్,విగ్నేష్,పట్ల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

